# అపరిచితులు కనిపిస్తే సమాచారమందించాలి

వేమనపల్లి,డిసెంబర్ 5 : గ్రామాల్లో ఎవరైనా అపరిచిత వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారమందించాలని, సంఘ విద్రోహ శక్తులకు సహకరించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెన్నూర్ రూరల్ సీఐ విద్యాసాగర్ పేర్కొన్నారు. పీఎల్‌జీఏ వారోత్సవాల సందర్భంగా మంగళవారం నీల్వాయి ఎస్‌ఐ సుబ్బారావు, పోలీసులతో



కల్లెంపల్లి గ్రామస్తులతో మాట్లాడుతున్న సీఐ విద్యాసాగర్

కలిసి కల్లెంపల్లి గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్టు ప్రోగ్రాం నిర్వహించారు. ఇండ్లలో సోదాలు నిర్వహించి సరైన ధ్రువీకరణ పత్రాలు లేని 18 బైకులు, 1 ఆటోను సీజ్ చేశారు. అనంతరం సీఐ మాట్లాడుతూ గతంలో కల్లెంపల్లి గ్రామం మండలానికి మారుమూల ప్రాంతంలో ఉండడంతో మావోయిస్టుల ఇక్కడకు వచ్చే వారని తెలిపారు. మావోయిస్టుల ప్రాబల్యం ఉండడంతో గ్రామం అభివృద్ధి చెందలేదన్నారు. ప్రస్తుతం జిల్లాలో మావోయిస్టుల ఉనికి లేకుండా పోయిందన్నారు. దీంతో గ్రామంలో రోడ్లు, విద్యుత్ తదితర సౌకర్యాలు ఏర్పడ్డాయన్నారు. ప్రజలకు ఏమైనా సమస్యలుంటే పోలీసుల దృష్టికి తీసుకొస్తే వాటిని పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఆపద సమయంలో డయల్ 100కు సమాచారం అందించాలన్నారు. గ్రామాల్లోని ఎవరైనా కొత్త వారు వస్తే ఆశ్రయం కల్పించవద్దని పేర్కొన్నారు. ప్రతి వాహనదారుడు వాహనానికి సంబంధించిన అన్ని ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలన్నారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని అనంతరం కల్లెంపల్లిలోని ఫెర్రీ పాయింట్లను పరిశీలించారు. నదిలో రాకపోకలు సాగిస్తున్న ప్రయాణికుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఎస్‌ఐ వెంకట్, స్పెషల్ పార్టీ, టీఎస్‌ఎస్‌పీ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ
CLASSIFIED
WANTED
jobs
★ రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461
★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-314356-All
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

# నిర్మల్ నుంచి అరుణాచలానికి ఆర్టీసీ సేవలు

నిర్మల్ అర్బన్, డిసెంబర్ 5 : నిర్మల్ ఆర్టీసీ డిపో నుంచి అరుణాచలానికి ఆర్టీసీ సేవలను నడుపుతున్నట్లు నిర్మల్ డిపో మేనేజర్ ప్రతిమా రెడ్డి తెలిపారు. ప్రతి పౌర్ణమి సందర్భంగా సేవలు నడుస్తాయని ఈనెల 24 మధ్యాహ్నం ఒంటి గంటకు బయల్దేరుతుందని పేర్కొన్నారు. నిర్మల్ నుంచి కాణిపాకం, వెల్లూర్, కంచి మీదుగా అరుణాచలం గిరి ప్రదక్షిణ చేసుకుని అక్కడి నుంచి 27న నిర్మల్‌కు తిరిగి రావడం జరుగుతుందని నాలుగు రోజుల ప్రయా ణానికి .ఒక్కొక్కరికీ రూ.4800 చార్జీలు ఉంటాయని ప్రయాణికులు ఈ అవకాశాన్నన్ని సద్వినియోగం చేసుకోవాలని మేనేజర్ కోరారు.

# భీమారంలో పులి సంచారం

- బూర్గుపల్లి నుంచి గొల్లవాగు, అర్కపల్లి మీదుగా వెళ్లిన పులి
- రెండు రోజులుగా ఇక్కడే ఆవాసం



ఎద్దు కళేబరం



ఆవు కళేబరం

భీమారం, డిసెంబర్ 5 : భీమారం మండలంలో పులి సంచారిస్తున్నంది. అటవీశాఖ అధికారులు పాద ముద్రలు గుర్తించే పనిలో పడ్డారు. భీమారం మండలం బూర్గుపల్లి నుంచి గొల్లవాగు ప్రాజెక్ట్, అర్కపల్లి, దానికి సమీపంలో ఉన్న గుట్ట పైనుంచి సోమవారం సాయంత్రం పులి సంచరించినట్లు తెలుస్తున్నది. భీమారం గొల్లవాగు ప్రాజెక్ట్‌లో నీటి నిల్వ ఉండగా తరుచూ పులి సంచరిస్తున్నట్లు అటవీశాఖ అధికారులు తెలుపుతున్నారు. బుద్దారం, కిష్టంపేట్ అటవీ ప్రాంతానికి వెళ్లి ఉంటుందని అటవీశాఖ అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. గుట్టపై రాళ్లు ఉండడంతో పులి పాద ముద్రలు పడలేదని అటవీశాఖ అధికారులు తెలుపుతున్నారు. బూర్గుపల్లి వచ్చిన పులి, అర్కపల్లి, గొల్లవాగు సమీపంలో పులి ఆవాసం ఏర్పాటు చేసుకుందని అటవీలోకి రైతులు, పశు కాపాల దారులు వెళ్లవద్దని సూచిస్తున్నారు. గత కొన్ని రోజులుగా బూర్గుపల్లి, పోలంపల్లి, ఎల్కే శ్వరం శివారు ప్రాంతంలో వన్యప్రాణుల వేట జోరుగా సాగుతున్నది. పోలంపల్లి గ్రామ శివారు ప్రాంతంలో పది రోజుల క్రితం వన్యప్రాణులు వేటకు వేసిన ఉచ్చుకు పడి అటవీ పంది మృతి చెందింది. పులి వన్య ప్రాణుల వేటగాళ్ల ఉచ్చులో పడుతుందనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

### పులి దాడిలో పశువులు హతం

చెన్నూర్ రూరల్, డిసెంబర్ 5 : చెన్నూర్ మండలం సంకారం గ్రామ సమీపంలో అటవీ ప్రాంతంలో పులి సంచరించడంతో ప్రజలు ఉలిక్కిపడ్డారు. సంకారం గ్రామానికి చెందిన మడె అర్జెయ్య, మడె పెద్ద మల్లయ్యకు చెందిన ఒక ఎద్దు, ఆవు పశువుల మందతో కలిసి సోమవారం మేతకు వెళ్లింది. రాత్రి అయిన రెండు పశువులు ఇంటికి రాకపోయేసరికి మంగళవారం అటవీ ప్రాంతంలోకి వెళ్లి చూశారు. పులి దాడి చేయడంతో రెండు పశువులు మృతి చెందాయి. వాటి కళేబారాలు కనిపించాయి. గత నెలలో వేమనపల్లి మండలంలో సంచరించిన పులి ఇటువైపుగా వచ్చినట్లు ఉందని పలువురు అభిప్రా యపడుతున్నారు. సంకారం అటవీ ప్రాంతంలో పులి సంచరిస్తున్న మాట వాస్తవమేనని అటవి అధికారులు సూచించారు. మృతి చెందగా పశువులకు ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందించాలని బాధిత రైతులు కోరుతున్నారు.

# ఈవీఎం, వీవీప్యాట్స్‌ను భద్రపరిచిన అధికారులు

నిర్మల్ టౌన్, డిసెంబర్ 5 : జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమీకృత భవనంలో ఈవీఎం గోదాముల్లో ఎన్నికల్లో వినియోగించిన ఈవీఎం, వీవీప్యాట్స్‌ను మంగళవారం భద్రపరిచినట్లు నిర్మల్ కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ తెలిపారు. జిల్లాలో నిర్మల్, ఖానాపూర్, ముథోల్ నియోజకవర్గాలకు జరిగిన ఎన్నికల్లో వినియోగించిన వీటిని గోదాంకు తరలించి రాజకీయ పార్టీల సమక్షంలో భద్రపరిచి సీల్ వేశామని తెలిపారు. అదనపు కలెక్టర్ కిశోర్‌కుమార్, తహసీల్దార్ శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్ రాకేశ్, సత్యనారాయణ ఉన్నారు.

గోదాముకు సీల్ వేయిస్తున్న నిర్మల్ కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్



### ఇంటి స్థలం గెట్టు కోసం గొడవ

చింతలమానేపల్లి, డిసెంబర్ 5 : మండలంలోని అడెపెల్లి గ్రామంలో మంగళవారం ఇద్దరి మధ్య జరిగిన ఇంటి స్థలం గెట్టు గొడవ దాడికి దారి తీసింది. నాయిని కొండయ్య, అన్నం లక్ష్మణ్ ఇండ్లు పక్క పక్కనే ఉండగా ఇద్దరు వరుసగా బావ బామ్మర్దులు. కాగా ఇంటి గెట్టు కోసం కొన్ని కాలంగా వివాదం ఉంది. మంగళవారం ఉదయం మరోసారి గొడవ జరిగింది. ఈ సమయంలో కొండయ్య కోపంతో అన్నం లక్ష్మణ్‌పై కర్రతో దాడి చేశాడు. లక్ష్మణ్ తలకు త్రీవ గాయాలయ్యాయి. కౌటాల సీఐ సాదిక్ పాషా ఘటన స్థలానికి చేరుకొని గాయపడ్డ వ్యక్తిని కాగజ్‌నగర్ హాస్పిటల్‌కు పంపించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

# ప్రిన్సిపాల్ తీరుపై ఉపాధ్యాయుల నిరసన

ముథోల్, డిసెంబర్ 5 : ముథోల్‌లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో మంగళవారం విరామ సమయంలో ప్రిన్సిపాల్ రఫీ ఉద్దీన్ తీరుకు నిరసనగా ఉపాధ్యాయులు ప్రధాన ద్వారం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రిన్సిపాల్ పౌరుష పదజాలంతో సంభాషించడంతో పాటు ప్రతిరోజూ ఉపాధ్యాయులకు మానసిక ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఉన్నతాధికారుల సమగ్రంగా విచారణ జరిపి ప్రిన్సిపల్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయమై ప్రిన్సిపాల్‌ను సంప్రదించగా ఉపాధ్యాయులు చేస్తున్న ఆరోపణల్లో నిజం లేదని విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని పనిచేస్తున్నామని వెల్లడించారు. విద్యార్థుల విద్యాభివృద్ధిపై దృష్టి పెట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందని పేరొకన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయులు

# అన్నివర్గాల సహకారంతోనే విజయం

నార్నూర్, డిసెంబర్ 5 : అన్ని వర్గాల సహకారంతోనే ఆసిఫాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా కోవలక్ష్మి గెలిచిందని సర్పంచ్‌ల సం ఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ గజా నంద్ నాయక్ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో మండల ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, నాయకులు, కార్యకర్తలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవలక్ష్మికి మెజార్టీ రావాడం చాలా సంతోషకరమని తెలిపారు. తమ బాధ్యతలను కీలకంగా పోషించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాధాలు తెలిపారు. మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో ఇలాగే కృషి చేయాలని ఆకాంక్షించారు. సహకార సంఘం ఇన్‌చార్జి చైర్మన్ ఆడే సురేశ్, ఎంపీటీసీ పరమేశ్వర్, ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తొడసం నాగోరావ్, మాజీ జడ్పీటీసీ రూపావతి జ్ఞానోబాపుష్కర్, సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు యుర్వేత రూప్‌దేవ్, ప్యాక్స్ డైరెక్టర్ దుర్గే కాంతారావ్,ఐటీడీఏ డైరెక్టర్ మడావి మాన్కు,నాయకులు లోకండే చంద్ర శేఖర్, రాథోడ్ సుభాష్, మడావి రూప్‌దేవ్, మాన్కు పటేల్, సయ్యద్ ఖాసీం, ఫిరోజ్‌ఖాన్, దాదే అలీ, నర్సింగ్‌మోరే, రాథోడ్ రమేశ్, సుల్తాన్ ఖాన్, మహ్మద్ ఖురేషి, శాంతారావ్, ఫడ్ విష్ణు, ముంతాజ్, షేక్ హుస్సేన్ తదితరులున్నారు.



మాట్లాడుతున్న సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ గజానంద్‌నాయక్

Classified Ads
నమస్తే తెలంగాణ
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
GST 5%
91827 77676, 91827 77679
91827 77671, 91827 77677